



# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 02 అక్టోబర్ 2025


## ఎంపీటీసీ పోటీకి

# ఆసక్తి చూపని నేతలు ?



### ఎన్నికల సందడి ప్రారంభం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో కొండాపూర్ మండలంలో రాజకీయ హడావిడి మొదలైంది. మొత్తం 12 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, నాయకులు ఆసక్తి చూపడం లేదు

**సర్పంచ్ పదవులపై తీవ్ర పోటీ**

గ్రామాల్లో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. సర్పంచ్ పదవి కోసం నేతల్లో అధిక ఆసక్తి

మిగతా 2 లో..

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్.....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో



మిగతా 2 లో..

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోద రాజనర్సింహ దసరా పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా పండుగ అనేది సత్యం పై అసత్యం, ధర్మం పై అధర్మం, న్యాయం పై అన్యాయం గెలిచిన విజయాన్ని సూచించే పర్వదినం. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, శాంతి, సౌహార్ద్ర వాతావరణం నెలకొనేలా దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, సంతోషం నింపాలని కోరుకుంటున్నాను. మా జిల్లాలో ప్రజల అభ్యున్నతి, అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తుంది. ఈ పండుగ సందర్భం మరింత స్ఫూర్తినిచ్చి, అందరి జీవితాల్లో సంపద, సంతోషం, శ్రేయస్సు నింపాలని కోరుకుంటున్నాను" అని మంత్రి పేర్కొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి

# శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు. అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.






### ఓటర్లకు సూచనలు

ఓటు హక్కు విలువ తెలుసుకోండి

ఓటు అనేది మీ హక్కు మాత్రమే కాదు, మీ భవిష్యత్తు నిర్ణయించే శక్తి. తాత్కాలిక లాభాల కోసం (డబ్బు, మద్యం, బహుమతులు) ఓటు అమ్మకండి.

అభ్యర్థిని పరీక్షించండి వ్యక్తిగత నైతిక విలువలు, నిజాయితీ, సమాజ సేవా చరిత్రను పరిశీలించండి. అభ్యర్థి గతంలో గ్రామానికి చేసిన సేవలు లేదా సామాజిక కార్యక్రమాలను గుర్తుంచుకోండి. అరహతలను చూడండి అభ్యర్థి చదువుకున్న స్థాయి, గ్రామాభివృద్ధి దృష్టి, నాయకత్వ లక్షణాలను



మిగతా 2 లో..

## ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్

# అమలులో ఉంటుంది




8 లో..

# ఎంపీటీసీ పోటీకి ఆసక్తి చూపని నేతలు ?



(మొదటి పేజీ తరువాయి..)

కనిపిస్తోంది. ముఖ్యంగా రాబోయే కాలంలో పరిశ్రమలు, ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు నిర్మాణం, భూముల విలువలు పెరగనున్నాయని భావించి సర్పంచ్ పదవిని పట్టుకోవాలని చాలామంది బరిలోకి దిగుతున్నారు.

పార్టీల హడావిడి కాంగ్రెస్, బిఆర్ఎస్ చురుకుగాబిజెపి సైలెంట్

కొండాపూర్ మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే గ్రామాల్లో బలంగా ప్రచారం మొదలుపెట్టాయి. అభ్యర్థుల ఎంపిక, హడావిడి నడుస్తోంది. అయితే బిజెపి మాత్రం ఇప్పటివరకు నిశ్శబ్దం పాటిస్తూ, పెద్దగా ఎన్నికల హడావిడి చూపించడం లేదు.

కోర్టులో బీసీ రిజర్వేషన్ అనిశ్చితిలో ఎన్నికలు?

ప్రభుత్వం ప్రకటించిన 42% బీసీ రిజర్వేషన్ కోర్టులో నిలుస్తుందా లేదా అన్న అంశం ఇప్పటికీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అనిశ్చితి కారణంగా చాలామంది నేతలు, కార్యకర్తలు తుది నిర్ణయం తీసుకోవడాన్ని నామినేషన్ల తుది తేదీల తర్వాతకే వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.

ఎన్నికలలో ఉపయోగించే అన్ని రకాల సామాగ్రి, భోజనం, వాహనాలు, షామియానా ఇతర అన్ని రకాల వాటికి సంబంధించి ధరలను ఫిక్స్ చేయడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ముందస్తు అనుమతి తీసుకొని నిర్వహించుకోవాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో ఒక ప్రత్యేక అకౌంట్ ను అందజేయాలని ఆ అకౌంట్ ద్వారా మాత్రమే ఎన్నికల్లో ఖర్చు చేయాలని సూచించారు. అలాగే ఖర్చులను కూడా ఎన్నికల నిబంధనకు లోబడి మాత్రమే ఖర్చు చేయాలని, ఖర్చుల వివరాలను ఏరోజుకారోజు అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లకు అందజేయాలని అన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థితో కలిపి ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. రెండు విడతల్లో ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడుతలలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 08457-230000 హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జడ్పీ డిప్యూటీ సీఈఓ రమేష్, డీపీఓ దేవకీదేవి, డిసిఓ నాగేశ్వర్రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అత్తు ఇమామ్, గయాసోద్దీన్, హర్షబ్ హుస్సేన్(ఐ.ఎన్.సి), రాజు, నాగరాజు (బిఎస్పీ), పున్నం రెడ్డి (ఎఏపి) తదితరులు పాల్గొన్నారు.




# ఓటర్లకు సూచనలు

(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలించండి. కేవలం కులం, పార్టీ, బంధుత్వం కోసం ఓటు వేయకండి. అభ్యర్థుల మేనిఫెస్టో అడగండి తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం, రహదారులు, ఉపాధి %-% వీటిపై వారి ప్రణాళికలు ఏమిటో తెలుసుకోండి. సమాజ అభివృద్ధి ప్రాధాన్యత వ్యక్తిగత లాభం కన్నా గ్రామం మొత్తం అభివృద్ధి, పారదర్శక పాలనపై దృష్టి పెట్టండి. స్వేచ్ఛగా ఓటు వేయండి ఎవరైనా ఒత్తిడి చేసినా, లంచం ఇచ్చినా %-% మీ మనసు చెప్పిన అభ్యర్థికి మాత్రమే ఓటు వేయండి. 7.అన్నింటికీ కన్నా ముందుగా ఏకగ్రీవనికి ప్రాధాన్యం ఇచ్చే విధంగా చేస్తే బాగుంటుంది, అభ్యర్థులు తమ గెలుపు కోసం లక్షల్లో డబ్బులు ఖర్చు చేయటానికి రెడీగా ఉన్నారు. తరువాత ఆ డబ్బులను వాళ్ళు ఎలా రాబడుతారో ఒకసారి ఆలోచించాలి, బీరు, బిర్యానికి మన ఓటు ను అమ్ముకోకుండా, అలోచించి నిర్ణయం తీసుకోవాలి

**చదుకున్నన్నా యువత చేయగల పనులు**

గ్రామాల్లో ఓటర్ అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయండి."మీ ఓటు %-% మీ భవిష్యత్తు" అనే పోస్టర్లు, పాంప్లెట్స్ పంచండి.సోషల్ మీడియా ద్వారా స్వచ్ఛమైన ఎన్నికల సందేశాలు పంచండి.అభ్యర్థుల మేనిఫెస్టోలను ప్రజలకు సులభ భాషలో వివరించండి.యువతలో ఫేక్ ప్రమిసెస్ గుర్తించే అవగాహన కల్పించండి. ఈ సూచనలు అమలు చేస్తే శుభ్రమైన ఎన్నికలు మంచి నాయకత్వం మంచి పాలన (ఇచ్చే నాయకుడై ఉండాలి.

## సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు..



**దుబ్బాక / అక్బర్ పేట్ భూంపల్లి మేజర్ న్యూస్**

ప్రకృతిని ఆరాధించి దైవ సమేతంగా భావించే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం.ఈ నేల మీద మొలిచే ప్రతి పువ్వుని తీర్చి దిద్ది గౌరమ్మకు రూపం దిద్ది జరుపుకునే పండుగ బతుకమ్మ. బుదవారం రోజున మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ.పదకొండు రోజులపాటు సాగే బతుకమ్మ పండుగకు ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ అష్టమి నాడు 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధించడం తరాల నాటి నుండి వస్తున్న మన తెలంగాణ సాంప్రదాయం. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం,ఆప్యాయతలు,భక్తి,భయం చెప్పుకుంటూ ఆడుతూ పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతారు.ఈ పండగ ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందాన్ని విరజల్లాలని అందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ గౌరమ్మని వేడుకుంటూ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మను పేర్చి చిట్టాపూర్ గ్రామ లో సంబరాలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ ర్యాకం పద్మ తీగల సులోచన ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాలు పేంటీ రేణుక సిలవేణి రేణుక ఎలాగారి బుజ్జి ఇరుకోటి స్వరూప చౌడం జయమ్మ ఇందిర ర్యాకం లావణ్య కమాటం పద్మ ర్యాకం నిర్మల కమాటం రాజమణి ర్యాకం మరియచౌడం మనసకమాటం నవనీత కమాటం సుజాత కమాటం కవిత కమాటం లావణ్య కమాటం సునీత ర్యాకం లడ్డు ర్యాకం రాణి తదితరులు పాల్గొన్నారు.

# బోయ నరసయ్య మరణం

## చాలా బాధాకరం

**దుబ్బాక/అక్బరు పేట-భూంపల్లి మేజర్ న్యూస్:,**



మంగళవారం రోజున రాత్రి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ శ్రీనివాస్ తండ్రి నర్సయ్య మరణించడం బాధాకరమని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య అన్నారు.విషయం తెలిసి బుదవారం రోజున ఉదయం వారి భౌతిక కాయాన్ని సందర్శించి బోయ నర్సయ్య మరణం విచారకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బా బాగవంతుణ్ణి ప్రార్థించారు. ఆవేదన వ్యక్తం చేసి వారి మృత దేహానికి వాళులర్పించిన చైర్మన్ వెంకటయ్య. చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు జన్నారెడ్డి మండల విద్యాధికారి దోమకొండ నర్సింలు తాజా మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలగౌడ్ మాజీ ఎంపీటీసీ ఉల్లెంగల నవ్య-నరేష్, మాజీ ఉపసర్పంచ్ పర్స స్వామి,ఎల్లగౌడ్, సాయి రెడ్డి,బోయిని లక్ష్మణ్,పుణ్యమైన నర్సింలు,కృష్ణ హరి,పాపని సురేష్,బాల్శెట్టి నందం బక్కి శ్రీకాంత్,కూతురు కుమార్,నీల నాగులు,గంగారమైన స్వామి,దరమేష్,తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## మేకల కనకయ్య ముదిరాజ్



**మర్కుక్ మేజర్ న్యూస్:**

మండలంలో ని పాములపర్తి గ్రామనికి చెందిన పిట్ల యాదయ్య వయస్సు 60 స,గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బి ఆర్ ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ బుధవారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూ, ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ జుట్టు సుధాకర్ పిట్ల రాములు పిట్ల రమేష్ చెక్కల నర్సింలు పిట్ల నాగేందర్ పిట్ల కరుణాకర్ కొండల్ కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

## అన్న ప్రసాదం వితరణ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



దేవి నవరాత్రులలో భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించ బడు దేవిశరన్నవరాత్రులో భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద శ్రీకేతకి సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ సౌజన్య తో అన్నదానం నిర్వహించడం జరిగింది.కార్యక్రమనికి ముఖ్య అతిధి గా స్టానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మరియు ఫైనాన్స్ సభ్యులు సరాప్ చంద్రయ, తాటికొండ కాశినాథ్, డిదిగే ప్రవీణ్ మాశెట్టి ప్రకాశం, మాజీ కౌన్సిలర్స్ చింత గోపాల్,సాతాని శ్రీశైలం చింత సాయి పూజారి సర్వోత్తమ శర్మ జై భవాని యూత్ అధ్యక్షులు శంకర్ గౌడ్ గౌరవ అధ్యక్షులు ఆకుల శివ కుమార్ ,కటకం కిరణ్, సంగన్న, రాచన్న స్వామీ,మునిపల్లి నాగు, చింటూ స్వామీ, చిన్న, ముంగి మలేషం అవుసలి సుధాకర్, , కనక ప్రవీణ్ ఆకుల వీరు చందు, పాల్గొన్నారు ??

## మహిషాసుర మర్దినిగా వనదుర్గమ్మ...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. పదవ రోజు బుధవారం నాడు వనదుర్గామాతను మహిషాసుర మర్దిని రూపంలో, ఎరుపు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

***నేడు శ్రీ రాజరాజేశ్వరి దేవి గా వన దుర్గమ్మ దర్శనం***

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ నేడు గురువారం వనదుర్గామాత రాజరాజేశ్వరి దేవి రూపంలో పసుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట,తిప్పనగుల్ల, వెంకటాపూర్ కె గ్రామాలలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.మహిళలు సాంప్రదాయమైన దుస్తులను ధరించి వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మలను ఉంచి ఓకే సి పువ్వేసి చందమామ... చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ అంటూ... మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ పాడుతూ కోలాటంతో పలువురుని అలరించారు.అనంతరం స్థానిక గడిం చెరువులో బతుకమ్మ తోపాటు గౌరమ్మను నిమజ్జనం చేసి మహిళలు వాయినాలను ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు

# ప్రతి ఒక్కరు పాటుపడాలి




**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ సహ కార్యవాహ బి నర్సింలు అన్నారు.. పెద్ద శంకరంపేటలో టిటిడి కళ్యాణమండపంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన విజయదశమి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. 1925 వ సంవత్సరంలో డాక్టర్ జి హెడ్గేవర్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సంస్థను ప్రారంభించారని వివరించారు.. హిందూ సంఘటన ధ్యేయంగా నిరంతరం ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.. ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తవుతుందని వంద సంవత్సరాల రాష్ట్రీయ స్వయంసేవ సాధించిన విజయాలు తదితర విషయాలను వివరించారు. పంచ పరివర్తనలో భాగంగా కుటుంబ ప్రబోధన్ సామాజిక సమరసత స్వదేశీ పర్యావరణ పరిరక్షణ. పౌర విధులు అంశాలపై ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో స్వయం సేవకులు మహిళలు పాల్గొన్నారు..



# ఘనంగా ఆయుధపూజ



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

పోలీస్ కమిషనరేట్ పెద్దకోడూర్ గ్రామ శివారులోగల సాయుధ దళాల కార్యాలయంలో బుధవారం రోజున ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు, మరియు జమ్మి చెట్టుకు పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ఆకాంక్షించారు. దుర్గమాత కరుణాకటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం అని చెప్పారు .సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏఆర్ పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, కార్తీక్, ఆర్ఎస్ఐలు సాయిచరణ్, సాయి ప్రసాద్, నిరంజన్, అభిలాష్, పుష్ప, ఏఆర్ అధికారులు సిబ్బంది మరియు సాయుధ దళ పోలీసులు, పోలీస్ మోటారు వాహనాల చోదకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా దసరా వేడుకలకు ఏర్పాట్లు

## జగ్గారెడ్డి నేతృత్వంలో నాలుగు దశాబ్దాలకు పైగా కన్నుల పండువగా దసరా ఉత్సవాలు





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

పట్టణమంతా పది రోజుల ముందు నుంచే విద్యుత్ ద్వీపాల వెలుగులు, రంగురంగుల కాంతులతో మెరిసిపోతున్న సంగారెడ్డి ఢీల్లీ రాంలీలా మైదానంలో జరిగే దసరా ఉత్సవాలను మైమరిపించే విధంగా,తెలంగాణలో అత్యంత వైభవంగా సంగారెడ్డిలో దసరా ఉత్సవం సాయంత్రం నాలుగు గంటలకు రామమందిరంలో భజన కార్యక్రమంతో దసరా వేడుకలు ప్రారంభం భజన పాటలు, భక్తి శ్రద్ధలతో గరుత్మంతుడు శావ ఊరేగింపు రామమందిరం భక్త భజన మండలితో పాటలు పాడుతూ ఊరేగింపులో పాల్గొననున్న జగ్గారెడ్డి రామమందిరం నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు శావ ఊరేగింపు అంబేద్కర్ స్టేడియంలో మిరుమిట్లు గొలిపే విద్యుత్ ద్వీపాల కాంతులతో దసరా సంబరాలు

కోట్ల రూపాయల సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేసిన జగ్గారెడ్డి ప్రముఖ సినీ నేపథ్య గాయనీ,గాయకులతో సంగీత విభావరి దసరా ఉత్సవాలను తిలకించేందుకు వేలాదిగా తరలిరానున్న సంగారెడ్డి జిల్లా వాసులు దుర్గామాత,జమ్మి చెట్టుకు పూజా కార్యక్రమం, పాలపిట్ట దర్శనం అనంతరం కళ్లు మిరుమిట్లు గొలిపే బానాసంచా అరగంటపాటు ఆకాశంలో కనువిందు ఆ తర్వాత రావణాసుర దహనంతో దసరా వేడుకలు ముగింపు





# తెలంగాణ సాంస్కృతిక చిహ్నం బతుకమ్మ

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో నీ బిడ్డ పేరేమి ఉయ్యాలో ఆట పాటలతో బతుకమ్మ బతుకమ్మ బంగారు బతుకమ్మ అంటూ ఆట, పాటలతో శిత్తు శిత్తుల బొమ్మా శివుని ముద్దుల బొమ్మా బంగారు బోమ్మా దొరికెనమ్మో ఈ వాడలోనా అంటూ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కారించుకొని పూవ్వును పూజించే సంస్కృతి సంప్రదాయమని అన్నారు. పూవ్వును పూజించే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలో ఉందని, బతుకమ్మ అంటే మన ఇంటి ఆడబిడ్డగా భావించే సాంప్రదాయం సాంస్కృతిక చిహ్నం బతుకమ్మని పేర్కొన్నారు. ఆట పాట, అనంతరం బతుకమ్మను గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ బతుకమ్మ సంబరాల్లో గ్రామ పెద్దలు, గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ, ఆట పాటలతో బతుకమ్మ ఉయ్యాలో అంటూ కుల మతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా అమ్మవారి శోభాయాత్ర

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన న్యాల్కల్ తో పాటు ఆయా గ్రామాల్లో శివాలయాల్లో వెలసిన అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో హోమాలు, పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల చివరిరోజు అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే అమ్మవారి ఊరేగింపుగా గ్రామాల పురవీధుల గుండా శోభ యాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కలు చెల్లించుకున్నారు.

# యువకుడి ఆత్మహత్య

**అందోల్ మేజర్ న్యూస్**



పట్టణంలో ఓ యువకుడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జోగిపేట పట్టణంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన స్థానిక ఎస్ఐ పాండు గౌడ్ వివరాలను వెల్లడించారు. జోగిపేట పట్టణంలోని మల్లన్నకాలనీకి చెందిన కమ్మరి నరేష్ (28) అనే యువకుడు మద్యానికి అలవాటు పడి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత నాలుగేండ్ల క్రితం నరేష్‌కు వివాహం కూడ జరుగగా, కొన్ని రోజులకే భార్యతో విభేదాలు ఏర్పడి విడాకులు తీసుకున్నారు. పట్టణంలో కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. మద్యానికి బాగా అలవాటు పడిన నరేష్ ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని జోగిపేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని సోదరుడు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పాత వాటర్ ట్యాంక్ వద్ద లీకేజీ

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని గ్రంథాలయం ఎదురుగా గల పాత వాటర్ ట్యాంక్ వద్ద నీటి లీకేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. పాత వాటర్ ట్యాంక్ సమీపంలో నీటి లీకేజీతో నీరు వృధాగా పోతుందంటూ వెంటనే మున్సిపల్ అధికారులు సమస్యను గుర్తించి పరిష్క రించాలని కోరారు. నీటి లీకేజీకి సంబ ంధించి శబ్దాలు రావడంతో భూమి లోపల నుంచి నీటి లీకేజీ కనిపించిందన్నారు. పైపులైన్లకు సంబంధించి లేదా మరే ఇతర వాల్ కు సంబంధించిందా తదితర అంశాలను గుర్తించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు.

# రాళ్లకత్వ గ్రామస్తుల నిరసన

**జిన్నారం మేజర్ న్యూస్:**





జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ గ్రామం 286 సర్వే నెంబర్ లో అక్రమంగా నిర్వహిస్తున్న క్రషర్ పనులను వెంటనే నిలిపివేయాలని బుధవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన అనంతరం గ్రామస్తులు సీఐ నయీముద్దీన్ ను కలిసి హైకోర్టు ఉత్తర్వుల కాపీని అందజేశారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం క్రషర్ నిర్వహణ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో దసరా వేడుకలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు పరిశ్రమల్లో విజయదశమి సందర్భంగా పరిశ్రమలను అందంగా తీర్చిదిద్దారు. ఈ మేరకు పరిశ్రమల ఏజమాన్యాల ఆధ్వర్యంలో కార్మికులు వారి కుటుంబ సభ్యులు యంత్ర వాహన పూజా, బతుకమ్మ కార్యక్రమాల్లో సంతోషంగా పాల్గొన్నారు. విందు భోజనాలతో పాటు ఆటపాటలతో అలరించారు. విజయదశమి సందర్భంగా యాజమాన్యం కార్మిక కుటుంబాలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సారి విజయదశమి వేడుకలతో పాటు గాంధీ జయంతి కూడా రావడంతో వేడుకలను ఒక రోజు ముందుగానే అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో పారిశ్రామిక వాడలో ముందస్తు పండుగ వాతావరణం నెలకొంది.

# పూలతో పూసిన పండుగ బతుకమ్మ

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో నీ బిడ్డ పేరేమి ఉయ్యాలో ఆట పాటలతో బతుకమ్మ బతుకమ్మ బంగారు బతుకమ్మ అంటూ ఆట, పాటలతో శిత్తు శిత్తుల బొమ్మా శివుని ముద్దుల బొమ్మా బంగారు బోమ్మా దొరికెనమ్మో ఈ వాడలోనా అంటూ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కారించుకొని పూవ్వును పూజించే సంస్కృతి సంప్రదాయమని గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూవ్వును పూజించే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలో ఉందని, బతుకమ్మ అంటే మన ఇంటి ఆడబిడ్డగా భావించే సాంప్రదాయం సాంస్కృతిక చిహ్నం బతుకమ్మని పేర్కొన్నారు. ఆట పాట, కోలాహాటం అనంతరం బతుకమ్మను గంగమ్మ ఓడికి సాగనంపారు. ఈ బతుకమ్మ సంబరాల్లో గ్రామ పెద్దలు, మాజీ జడ్పీటీసీ ఏసురత్నం, చిరంజీవి రెడ్డి, కెంపుల బక్కన్న, విఠల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, గొల్ల నాగేష్ యాదవ్, బొయిని రాచన్న ముదిరాజ్, కెంపుల వేణుగోపాల్, వేణుగోపాల్ రెడ్డి, కొనాపురం శ్రీనివాస్ పాటిల్, అమర్నాథ్ రెడ్డి, బిడెకన్నె గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ, ఆట పాటలతో బతుకమ్మ ఉయ్యాలో అంటూ కుల మతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

## పువ్వులను పూజించే గొప్ప సాంప్రదాయం బతుకమ్మ పండుగకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ సుహాసిని రెడ్డి



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ప్రజలదని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలకు హాజరై బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ముందుగా గ్రామంలో సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు డప్పు వాయిద్యలతో లతో ఊరేగింపుగా గ్రామ ప్రధాన వీధులైన మార్కెట్ వద్ద , హనుమాన్ ఆలయం వద్ద, పల్లె గడ్డ , పలు కాలనీల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. యువతులు డిజె సౌండ్ పై కోలాటం ఆడారు అనంతరం గ్రామ శివారులోని మినీ ట్యాంక్ బండ్ పై బతకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మలు ఆడారు. డిజే సౌండ్ పై చేసిన కోలాట ఆటలు పలువురిని ఆకట్టుకున్నాయి . ఈ సందర్భంగా గ్రామ పురోహితులు ,సుమన్ శర్మ అతిధులతో బతుకమ్మ ,గంగమ్మ , గౌరమ్మ , కట్ట మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ప్రజలదని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిలుముల దుర్గారెడ్డి, చిలుముల చిన్నం రెడ్డి, చంద్రం దుర్గా గౌడ్ , చంద్రం కృష్ణ గౌడ్ , కౌడ శ్రీనివాస్ గుప్తా , కుర్మా లక్ష్మణ్ , మక్బుల్, పోల నవీన్ కుమార్, మట్ట నీరజ రెడ్డి , రిటైర్డ్ ఎస్ఐ శేట్టయ్య , పుండరీకం గౌడ్, మోతిలాల్ గౌడ్, చిరంజీవి, చంద్రం కిషోర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ , సుధాకర్ రావు , రాములు , గ్రామ పెద్దలు , మహిళలు, యువకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా సద్దుల బతుకమ్మ సంబురం



**చేగుంట:చేగుంట మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రజల జీవన విధానంలో భాగమై, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ వేడుకలు చేగుంట మండలంలో అత్యంత వైభవంగా బుధవారం జరిగాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మ గురించి పాటలు పాడుతూ ఆటలాడుతూ అలరించారు. చేగుంట మండలంలో సోమవారం కొన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ పూర్తి చేసుకోగా, బుధవారం కొన్ని గ్రామాలలో సభ్యుల బతుకమ్మను జరిపారు. చేగుంట లోని వీధులలో బతుకమ్మల ఆట పాటలతో గౌరమ్మ రూపాన్ని కొలుస్తూ సాయంత్రం వేళ పూర చెరువుకు చేరుకున్నారు. ఉదయం నుండే మహిళలు బతుకమ్మను వివిధ పూలతో పేర్చడం జరిగింది. గ్రామం మొత్తాన్ని మహిళలు బతుకమ్మలతో పూలవనంగా మల్చారు. చేగుంట ఊర చెరువు వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లను గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ దీపాలతో ఊర చెరువును అందంగా అలంకరించారు. 44వ జాతీయ రహదారి ని దాటి వెళ్లాల్సి రావడం వల్ల చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తన సిబ్బందితో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. చేగుంట ఊరు చెరువు వద్ద హద్దులు తెచ్చుకొని భుజించే ప్రజల కోసం చేగుంట మాజీ సర్పంచ్ చిట్టబోయిన రఘుపతి ప్రతి ఏటా తాగునీరు అందించిన విధంగానే ఈ ఏడు కూడా వాటర్ బాటిల్లతో నీటిని అందించారు. భారీ వర్షాల కారణంగా ప్రతిఏటా చెరువులో ఏర్పాటు చేసే కార్యక్రమాలను స్థలభావం వల్ల ఏర్పాటు చేయలేకపోయారు. చేగుంట లోని ఒక్కో వీధి నుండి మహిళలు వరుస కట్టి వస్తుంటే సూపర్ లకు ఆ దృశ్యం కనువిందు కలిగిస్తుందనడం అతిశయోక్తి కాదు. మహిళలు భక్తి భావంతో ప్రతిఏటా ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మ రూపాన్ని ఇచ్చే కొల్చుకుంటారు. తొమ్మిది రోజులుగా జరిగే ఈ బతుకమ్మ వేడుక సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. గౌరమ్మ స్వరూపమైన బతుకమ్మను నిమజ్జనం చేసి మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం చెప్పుకోదగ్గ విశేషం.



# మహిబత్ పూర్ గ్రామంలో ఎస్సీలుగా పుట్టడమే నేరమా

**ఎల్గోయి ప్రసాద్**

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మహాబత్పూర్ గ్రామంలో ఎస్సీలుగా పుట్టడమే మేము చేసిన తప్పా మా గ్రామంలో 220 మంది దళితులు ఉన్న ఒక్క ఎస్సీ వార్డు మెంబర్ కూడా రిజర్వేషన్ రాకపోవడం విడ్డూరంగా ఉంది అన్ని రాయికోడ్ మండలం మహాబాత్పూర్ గ్రామానికి చెందిన ఎల్గోయి ప్రసాద్ వాపోతున్నారు . రాజకీయాల్లో ముందుకు రావాలని మాకు ఎంతో ఆశగా ఉంది. అయితే గ్రామాల్లో ఒక్క అనుకూలమైన రిజర్వేషన్లు రాకపోవడంతో రాజకీయం అంటేనే నిరాశకు గురవుతున్నాం. మా గ్రామంలో సర్పంచ్ పోటీలో పాల్గొనే అవకాశం లేదా.. అసలు మా ఊరిలో దళితులు రాజకీయం చేసేందుకు అర్హులు కారా గ్రామాల్లో రాజకీయం చేయాలని ఎంతో ఆశ వున్నప్పటికి రిజర్వేషన్ సహకరించకపోవడంతో ఏం చేయలేకపోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.లేదంటే ఎలక్షన్స్ ను బైకట్ చేస్తాము అన్ని సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మహాబాత్పూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు

## కేతకీ సంగమేశ్వర స్వామి దర్శించుకున్న జంమ్గి గ్రామ జే పీరప్ప

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జంమ్గి గ్రామ చిమ్నపూర్ ఎక్స్ రోడ్ గల వారి తుల్జా భవాని మాత కిరాణం షాప్ యజమాని జంమ్గి కే గ్రామానికి చెందిన జే పిరప్ప మండల పట్టణ ప్రజలకు అధికారులకు నాయకులకు శ్రేయోభిలాషులకు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలోని ప్రజలకు మరియు అలాగే వారి ప్రతి రైతుకు సమృద్ధిగా పాడి పంటలు బాగా పండాలని తెలిపారు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని తెలిపారు

## అందోల్ నియోజవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



విజయదశమి పర్వదినం సందర్భంగా అందోల్ నియోజవర్గం ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు.అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచించారు.

## వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

**అందోల్ మేజర్ న్యూస్:**



తెలంగాణ అమరవీరుడు కేపీ రవీందర్ (పిట్ల రాజు )14 వర్ధంతి సందర్భంగా బుధవారం కుటుంబ సభ్యులు, సోదరుడు పిట్ల అనిల్ కుమార్ దివ్యాంగులకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న భవిత సెంటర్ లో దివ్యాంగుల సౌకర్యార్థం అందించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా తనకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేశాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సోమనారాయణ, భవిత కేంద్రం ఐ ఈ ఆర్ పి లు విజయ చారి, దివ్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బహుజన జెండా ఎగురవేస్తాం

## బీఎస్పీ జిల్లా నూతన అధ్యక్షుడు...... పుల్లూరు ఉమేశ్



**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**

పూలే ,అంబేద్కర్, కాన్సిరాం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆశయాలు, ప్రజల అండతో జిల్లా లో బహుజన జెండా ఎగర వేస్తామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ అన్నారు.బుధవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారానికై నిరంతరం పనిచేస్తానని అన్నారు. ప్రజా సమస్యలపై ని పోరాడుతానన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం చేస్తూ , నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థి నాయకుడిగా మొదలైన తన ఉద్యమ జీవితంలో దేశంలోనే మూడో అతిపెద్ద జాతీయ రాజకీయ పార్టీగా ఉన్న బీఎస్పీకి జిల్లా అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, తన నియమాకానికి సహకరించిన జాతీయ సమన్వయకర్త అతార్ సింగ్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ మరియు సురేష్ ఆర్య రాష్ట్ర కోఆర్డినేటర్లు దయానందరావు, మీసాని రామచంద్రం మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చేది బహుజన రాజ్యాధికారమేనని ప్రజలు బీఎస్పీ తో కలసి నడవాలని కోరారు. నా నియామకం కోసం సహకరించిన బిఎస్పి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అసెంబ్లీ నాయకులు మండల కమిటీ మరియు కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొనసాగుతున్న త్రిరాత్రోత్సవాలు



**సిద్ధిపేట ప్రతినిధి/ కొమురవెల్లి , మేజర్ న్యూస్......**

పూర్ణాహుతి కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్నటువంటి త్రిరాత్రోత్సవాలు భాగంగా బుధవారం రోజున మూడవరోజు గణపతి పూజతో ప్రారంభం చేసి మంటపదేవత ఆరాధన అమ్మవారికి విశేషంగా చతుష్షష్ట్యుపచార మహా పూజ అనంతరం మహాగణపతి లక్ష్మీ గణపతి మంటప దేవత హవనము మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి హెూమము నిర్వహించారు. అనంతరం జయాది హెూమం బలిహరణమహా పూర్ణాహుతి అమ్మవారికి విశేషద్రవ్య సమర్పణ కుమారి పూజ సువాసినీపూజ , రాజోపచారాలు మహా మంగళహారతి మహా మంత్రపుష్ప సమర్పణ చేశారు. తదనంతరం వచ్చినటువంటి భక్తులకి తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు మల్లయ్య స్వామి ప్రధాన అర్చకులు మహాదేవ మల్లికార్జున్ అర్చకులు ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ పర్యవేక్షకులు శ్రీరాములు శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి

**మద్దూరు/మేజర్ న్యూస్....**




విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిఎసిఎస్ ఇర్రి రాజిరెడ్డి అన్నారు. మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో గత వారం రోజులుగా మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన శీతాకాల శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలోని హైస్కూల్లో ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజు అధ్యక్షతనగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశం కు వైస్ చైర్మన్ రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు బహుమతులను అందజేశారు. గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించిన శీతాకాల శిబిరానికి సహకరి ంచిన దాతలను నిర్వాహకులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఇంచార్జ్ హెడ్మాస్టర్ లక్ష్మీనరసయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు రామ్మూర్తి, సిద్ధిరాములు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మార్కుక్ మేజర్ న్యూస్:**

తే లంగాణ సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించే బతుకమ్మ పండుగ సంబరాలు మర్కుక్ మండల%శీ%లో బుధవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామంలో మహిళలు యువతులతో కలిసి ఉత్సాహంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడారు. తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చుకుని మహిళలు చిన్నారులు యువతులు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి..



## పర్స దేవరాజ్ తాజా మాజీ ఉపసర్పంచ్...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని అచ్చుమాయపల్లి గ్రామంలో పర్స దేవరాజ్ సహకారంతో బుదవారం రోజున మిత్ర సేన యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో పరశురాం నగర్, అచ్చుమాయపల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు. హెూరా హెూరి గా తలపడుతూ మ్యాచులు సాగాయి ఈనాటి ఫైనల్ లో అచ్చుమాయపల్లి యువకులు విజేతగా నిలిచినారు. పరశురాం నగర్ యువకులు రన్నర్సుగా నిలిచారు. విజేతలకు పోటీలలో పాల్గొన్న యువతకు పర్స దేవరాజు శుభాకాంక్షలు తెలిపినారు. యువకులు వివిధ రకాల క్రీడల్లో పాల్గొని ముందుకు సాగాలని వారికి సూచించారు. విజేతలుగా నిలిచిన అచ్చుమయ్యపల్లి యువ జట్టుకు బహుమతిగా 2500 రూపాయలు రన్నర్సుగా నిలిచిన పరుశురాం నగర్ జట్టుకు 1500 రూపాయలు పర్స దేవరాజ్ బహుమతిగా అందించారు. యువతను ప్రోత్సహించి బహుమతులు అందించిన దానికి యువత వరుస దేవరాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు ఎల్లప్పుడూ దేవన్న కు అండగా ఉంటామని తెలియజేశారు.



## ఆర్ఎస్ఎస్ దశాబ్ది ఉత్సవాలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూర్ మండలంలోని లద్నూర్ గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ దశాబ్ది ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల సంఖ్యలో గనవేష్ %శీ% స్వయం సేవకులు గ్రామ నలువీధులలో పద సంచలనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయదశమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా కార్య వాహా అమరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆర్ఎస్ఎస్ సందేశంలో చేపట్టిన దేశభక్తి సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల కండ కార్య వాహా బోడగం సిద్ధారెడ్డి, శాఖ కార్యవాహు బండ ఉపేందర్, పాలకుర్తి సిద్ధిరాములు, మల్లారపు రాజు, అన్నోజు భాస్కర్, స్వయం సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీపెద్దమ్మతల్లి ఉత్సవ విగ్రహ దాతలకు సన్మానం.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బుధవారం ఉత్సవాలు ముగింపుతో దేవాలయంలో యజ్ఞ ఓమాలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపెద్దమ్మ తల్లి ఉత్సవ విగ్రహ దాతలకు ముదిరాజ్ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కనకయ్య మాజీ సర్పంచ్ ఐలం శివ రెడ్డమైన రవీందర్, రవి కృష్ణమూర్తి నర్సింలు తుం శ్రీకాంత్ విజయ్ కుమార్ రోహిత్ భూమయ్య మల్లం ఐలయ్య సాయిలు నర్సింలు స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు

# దసరా రోజున ఈ పరిహారాలు చేయండి..



జాతకంలో శని దోషంతో బాధపడుతున్నవారికి దోష నివారణకు దసరా ఒక గొప్ప అవకాశం. విజయదశమి రోజున కొన్ని పరిహారాలను చేయడం వలన శని దోషాన్ని సులభంగా తొలగించుకోవచ్చు. కనుక దసరా రోజున శని దోషం నుంచి బయటపడటానికి ఏమి చేయాలో తెలుసుకుందాం.

దసరా పండగను విజయదశమి అని కూడా పిలుస్తారు. హిందూ మతంలో ప్రత్యేక ప్రాముఖ్యత కలిగిన.. ప్రధాన పండుగలలో ఒకటి. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలోని శుక్ల పక్షం పదవ రోజున దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. దసరా పండగను దేశంలో ఒకొక్క ప్రాంతంలో ఒకొక్క విధంగా జరుపుకుంటారు. అయితే ఎవరి జాతకంలోనైనా శని దోషం ఉన్నా.. ఎవరైనా శని సంబంధిత బాధలతో ఇబ్బంది పడుతున్నా వాటి నుంచి బయట పడేందుకు దసరా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ రోజున ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఈ ప్రతికూల ప్రభావాలను అధిగమించడానికి చేయాల్సిన పరిహారాల గురించి తెలుసుకుందాం.

దసరా నాడు శని దోష నివారణ పరిహారాలు జాతకంలో శని దోషం ఉన్నవారు దసరా రోజున జమ్మి చెట్టుని పూజించాలి. అంతేకాదు దసరా రోజున ఇంటికి ఈశాన్య దిశలో జమ్మి చెట్టుని నాటాలి. ఇది జాతకంలోని శని దోషాన్ని తొలగిస్తుందని చెబుతారు.

శనీశ్వరుడు, హనుమంతుని ఆరాధన జ్యోతిష్య శాస్త్రం ప్రకారం హనుమంతుని భక్తులు ప్రతిరోజూ హనుమాన్ చాలీసాను క్రమం తప్పకుండా పఠించాలి. ఇలా చేయడం వల్ల శని దోష ప్రభావాల నుంచి హనుమంతుడు తన భక్తులను రక్షిస్తాడు. ఎవరైనా జాతకంలో శని దోషంతో ఇబ్బంది పడుతుంటే.. దాని నుంచి ఉపశమనం పొందడానికి దసరా రోజున శనీశ్వరుడిని, హనుమంతుడిని పూజించడం చాలా ఫలవంతం.

మహా నవమి రోజు మహిషాసుర మర్దినిగా దుర్గమ్మ దర్శనం..

నువ్వుల నూనె దీపం జాతకంలో శని సంబంధిత దోషం ఉన్నవారు.. లేదా ఏలినాటి శని లేదా శని ధైయ్యతో బాధపడుతున్నవారు.. దసరా రోజున నువ్వుల నూనె దీపం వెలిగిస్తే.. ఆ దోషాల నుంచి ఉపశమనం పొందుతారని చెబుతారు. ఈ పరిహారం శని సంబంధిత కష్టాల నుంచి ఉపశమనం కలిగిస్తుందని నమ్మకం.

కొబ్బరి కాయతో పరిహారం హిందూ మతంలో కొబ్బరికాయలను చాలా పవిత్రంగా భావిస్తారు. దసరా రోజున కొబ్బరికాయను తీసుకొని దానిని మీ తల చుట్టూ 21 సార్లు తిప్పుకుని ఆపై దానిని నేలమీద కొబ్బరి కాయ పగిలేలా కొట్టాలి. ఈ పరిహారం శనీశ్వర ప్రతికూల ప్రభావాల నుంచి ఉపశమనం కలిగిస్తుందని.. సుఖం, శ్రేయస్సును తెస్తుందని చెబుతారు.

రామచరిత మానస్ పఠనం జాతకంలో ఉన్న శని దోషాన్ని తొలగించి.. సమస్యల నుంచి శాశ్వతంగా బయటపడటానికి.. దసరా రోజున ఇంట్లో సుందరకాండ , రామ చరిత మానస్‌లను పారాయణం చేయడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది.



## దుర్గమ్మ నిమజ్జన వేడుక ఎప్పుడు?

### శుభ సమయం.. పద్ధతి తెలుసుకోండి..

దసరా నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 22వ తేదీన ప్రారంభం అయ్యాయి.. అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయదశమితో ముగుస్తుంది. ఈ రోజున మండపాలలో ప్రతిష్టించిన దుర్గమ్మ విగ్రహాలను కూడా నిమజ్జనం చేసి అమ్మవారికి వీడ్కోలు పలుకుతారు. కుటుంబంలో ఆనందం, శ్రేయస్సు కోసం ప్రార్థన చేస్తారు. ఈ దసరా నవరాత్రి పండుగ భక్తి, విశ్వాసం, నూతన శక్తితో జీవితాన్ని గడిపే విధంగా ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుంది.

నవరాత్రి తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలను అందుకున్న దుర్గాదేవిని దసరా రోజున నిమజ్జనం చేస్తారు. ఇది నవరాత్రి ముగింపును సూచించే ఒక ప్రత్యేక కార్యక్రమం. తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాల్లో దుర్గాదేవిని సంప్రదాయంగా పూజించిన తర్వాత.. దశమి తిథి రోజున విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. దసరానే విజయదశమి అని కూడా అంటారు. ఈ రోజున భక్తులు దుర్గాదేవి విగ్రహాలను, పూజ ప్రారంభంలో ఏర్పాటు చేసిన కలశాన్ని (ఘటస్థాపన) నిమజ్జనం చేస్తారు. దుర్గామ్మకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ.. వచ్చే ఏడాది తిరిగి రావాలని ప్రార్థిస్తారు.



## మహా నవమి రోజు మహిషాసుర మర్దినిగా దుర్గమ్మ దర్శనం..





ఈ సంవత్సరం దేవీ నవరాత్రులు సెప్టెంబర్ 22 నుంచి ప్రారంభమై... అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ 11 రోజులు దుర్గాదేవి వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇస్తోంది. దసరా నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ పదవ రోజున శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తుంది.దేశ వ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ 11 రోజులు పాటు%ొ%11 అలంకారాల్లో భక్తులకు దర్శనం ఇస్తోంది. ఈ రోజు నవరాత్రిలో 10వ రోజు. మహా నవమి సందర్భంగా దుర్గాదేవి శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించేందుకు దేవతలంతా తమ శక్తులను జోడించి దుర్గాదేవిని సృష్టించారు. మహా నవమి రోజున దుర్గాదేవిని అపరాజితగా పూజిస్తారు. మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు సింహవాహినిగా పది చేతులలో పది ఆయుధాలను ధరించి రౌద్ర రూపంలో భక్తులకు దర్శనం ఇస్తుంది. ఈ రోజు మహిషాసురమర్దినికి ఎరుపు రంగు వస్త్రాలను సమర్పించడం, ఎరుపు రంగు పువ్వులతో పూజించడం శుభప్రదం అని నమ్మకం. ఈ రోజున అమ్మవారిని పూజిస్తే శత్రువులపై విజయం సాధిస్తారని .. జీవితంలో కలిగే అన్ని భయాలు తొలగిపోతాయని నమ్మకం. మంత్ర, తంత్ర, యంత్రాలన్నీ జగన్మాతలోనే చేరుతాయి.















## ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్

# అమలులో ఉంటుంది



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆధ్వర్యంలో జిల్లాలోని ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసిసి బృందాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 29 నుండి ఎన్నికల రిజల్ట్ వచ్చిన తర్వాత మళ్లీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ముగిసిందనే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం రెండు దశలలో జడ్పిటిసి, మరియు ఎంపిటిసి ఎన్నికల పోలింగ్, మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏమి చేయాలో ఏమి చేయరాదో అన్ని నిఘా బృందాలు క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు. ఓటర్లు ప్రశాంత వారంలో తమ ఓటు హక్కును స్థానిక సంస్థల ఎన్నికలలో వినియోగించుకునేందుకు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించకుండా పర్యవేక్షించేందుకు ఎంసిసి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరికీ ఒకే విధమైన నిబంధనలు వర్తిస్తాయని స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధన మేరకు అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఎవరు నిబంధనలను అతిక్రమించి ఓటర్లను మభ్యపెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం లాంటివి చేయకుండా నిఘా ఉంచాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా అన్ని నిగా బృందాలు పగడ్బందీగా తమ విధులను నిర్వహించాలని అన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీం ల వద్ద సిసి కెమెరా, వీడియో మరియు హ్యాండ్ కెమెరాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిఘా బృందాల పనితీరుపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలు అత్యవసరానికి తీసుకువెళ్లే నగదును స్వాధీనం చేసుకొని ప్రజలను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని ఎన్నికల నిబంధనల మేరకు 50వేల రూపాయల కంటే ఎక్కువ తమ వెంట తీసుకు వెళ్తే వాటికి సరైన పత్రాలు చూపించకపోతే సీజ్ చేయాలని అన్నారు. బ్యాంకులకు సరఫరా అయ్యే నిధుల పై కూడా ప్రత్యేక నిఘాబెట్టి అనుమతికి మించిన నగదు సరఫరా కాకుండా చూడాలని అన్నారు. అనుమతులకు మించి లిక్కర్ సరఫరా కాకుండా ఎక్సైజ్ శాఖ తోపాటు నిఘుబృందాలు ఫోకస్ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) గరీమా అగ్రవాల్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మహానవమి.. ఈ పూజ చేయనిదే నవరాత్రులు పూర్తికావు..

శక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవిని పూజించే నవరాత్రి వేడుకలు రేపటితో మహానవమి రూపంలో ముగుస్తున్నాయి. ఈ పవిత్రమైన రోజున సిద్ధిదాత్రి దేవిని పూజించడం వలన సకల సిద్ధులు లభిస్తాయని నమ్మకం. ఈ మహానవమి రోజున హవన యాగం, కన్యా పూజకు సంబంధించిన శుభ సమయాలు ఎప్పుడు? ఈ పూజా కార్యక్రమాలు ఎలా నిర్వహించాలి? పూర్తి నవరాత్రి ఫలితాన్ని ఒక్క రోజులో ఎలా పొందాలి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.నవరాత్రిలో తొమ్మిదో రోజును మహానవమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ మాసం నవమి తిథి మంగళవారం (అక్టోబర్ 30న) సాయంత్రం 6:06 గంటలకు ప్రారంభమై.. రేపు అంటే అక్టోబర్ 1న సాయంత్రం 7:01 గంటలకు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో నవరాత్రిలో మహానవమి వేడుకలను రేపు జరుపుకోనున్నారు. ఈ రోజున కొంతమంది దుర్గాదేవి మహిషాసుర మర్దిని రూపాన్ని పూజిస్తే, మరికొందరు సిద్ధిదాత్రిని పుజిస్తారు.మహానవమి పూజ తర్వాత హవన యాగం చేయడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది. అలా చేయడానికి ఉత్తమ సమయం ఉదయం 6:20 నుంచి 11:40 గంటల మధ్య. ఈ సమయంలో హవన యాగం చేయడం, దుర్గాదేవి స్వరూపంగా భావించి బాలికలను పూజించడం శుభప్రదం అని నమ్మకం. ఇలా పూజిచడం వలన అమ్మవారి అనుగ్రహంతో ప్రత్యేక ప్రయోజనాలు లభిస్తాయి.బాలికలను పూజించడానికి శుభ సమయం మహానవమి నాడు కన్యా పూజకు మొదటి శుభ సమయం రేపు ఉదయం 5:01 నుంచి 6:14 వరకు. రెండవ శుభ సమయం మధ్యాహ్నం 2:09 నుంచి 2:57 వరకు ఉంటుంది.

